నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

శనివారం 7 అక్టోబర్ 2023

SATURDAY, OCTOBER 7, 2023




వెస్ట్‌మారేడ్‌పల్లిలో 'సీఎం బ్రేక్‌ఫాస్ట్'లో భాగంగా విద్యార్థినికి టిఫిన్ అందిస్తున్న మంత్రి కేటీఆర్, చిత్రంలో కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత



అమీర్‌పేట్ డీకేరోడ్డులోని ప్రభుత్వ పాఠశాలలో అల్పాహారం తీసుకుంటున్న విద్యార్థులు



రావిర్యాలలో పిల్లలతో ముచ్చటిస్తున్న మంత్రి హరీశ్‌రావు, చిత్రంలో మంత్రి సబితాఇంద్రారెడ్డి



అమీర్‌పేట్ డీకేరోడ్డు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినికి ఇడ్లీ తినిపిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ చిత్రంలో మంత్రి మహమూద్ అలీ

# అమ్మలా.. కమ్మగా..



## సర్కారు బడుల్లో సీఎం బ్రేక్‌ఫాస్ట్

- 1-10 తరగతుల విద్యార్థులకు ప్రతి రోజు అల్పాహారం
- రావిర్యాలలో మంత్రులు హరీశ్‌రావు, సబితాఇంద్రారెడ్డి..
- వెస్ట్‌మారేడ్‌పల్లి హైస్కూల్‌లో ప్రారంభించిన మంత్రి కేటీఆర్

**తెలంగాణ** ప్రభుత్వం విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చింది. సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో ఎన్నో గొప్ప సంస్కరణలు అమలయ్యాయి. ఇప్పుడు మరో మానవీయ పథకానికి తెలంగాణ సర్కారు శ్రీకారం చుట్టింది. చక్కని చదువు కోసం ఉదయాన్నే విద్యార్థుల కడుపు నింపాలన్న గొప్ప సంకల్పంతో సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకం శుక్రవారం నుంచి అందుబాటులోకి వచ్చింది. రావిర్యాల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మంత్రులు హరీశ్‌రావు, సబితాఇంద్రారెడ్డి, వెస్ట్‌మారేడ్‌పల్లి హైస్కూల్‌లో మంత్రి కేటీఆర్, మేడిపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంత్రి మల్లారెడ్డి, అడ్డగుట్ట ప్రభుత్వ పాఠశాలలో డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్, అమీర్‌పేట్ డీకేరోడ్డులోని ప్రభుత్వ పాఠశాలలో మంత్రులు తలసాని, మహమూద్ అలీ ఈ పథకాన్ని ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకున్న మంత్రి కేటీఆర్.. హైదరాబాద్ జిల్లాలో 1,46,086 మంది విద్యార్థులతో సహా జీహెచ్ఎంసీ పరిధిలో 2,38,808 మంది విద్యార్థులకు 'సీఎం బ్రేక్‌ఫాస్ట్‌తో ప్రయోజనం చేకూరనున్నట్లు తెలిపారు. అలాగే ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, మాగంటి గోపీనాథ్, దానం నాగేందర్, ముఠాగోపాల్, గాంధీ, కృష్ణారావు, వివేకానంద్, బేతి సుభాష్‌రెడ్డి తమ నియోజకవర్గాల్లో అల్పాహార పథకాన్ని ప్రారంభించారు.


లోపలి పేజీల్లో..

కొత్తగా 4 ఎంఎంటీఎస్ రైళ్లు IV

బతుకమ్మ సంబురం

మూడు రోజులు.. 3.50 లక్షల చీరెలు పంపిణీ 12






